మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం
18 అక్టోబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# చర్ల మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో సమస్యలు పరిష్కరించాలి.

– వీధి దీపాలు, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలపై పంచాయతీ కార్యదర్శులకు బీఆర్ఎస్ నాయకుల వినతిపత్రాలు.

**చర్ల అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని 26 గ్రామ పంచాయతీల పరిధిలో నెలకొన్న స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. గ్రామాల్లో వీధి దీపాలు, విద్యుత్ దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ, మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు, తాగునీటి సరఫరా తదితర సమస్యలను గుర్తించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు, భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, మాజీ ఇన్‌చార్జి మానే రామకృష్ణ, చర్ల మండల పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు, కో–కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో స్థానిక సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.
చర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి రాంబాబుకు బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కనుకు భద్రం, అలవాల కృష్ణ వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని, మురుగు కాలువలను





ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, పేరుకుపోయిన చెత్తను తొలగించాలని, వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
గ్రామాల వారీగా సమస్యల గుర్తింపు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు స్థానిక సమస్యలను గుర్తించి సంబంధిత పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆర్. కొత్తగూడెంలో గొర్ల రాజబాబు, కలివేరులో ప్రసాద్, గొమ్ముగూడెంలో సంతపూరి సతీష్, లింగాపురంలో తడికల బుల్లెబ్బాయి, కిషోర్, గొంపల్లిలో రాట్నాల శ్రీరామ్మూర్తి, గోవర్ధన్, మొగళ్లపల్లిలో యడ్ల రామదాసు, సుబ్బంపేటలో ఉబ్బా చంటి, తిప్పాపురంలో కారం కన్నారావు, తేగడలో సత్యనారాయణ రాజు యువజన నాయకుల ఆధ్వర్యంలో సమస్యలను గుర్తించి వినతిపత్రాల సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చర్ల గ్రామ పంచాయతీ పరిధిలో పార్టీ సీనియర్ నాయకులు తోటపల్లి మాధవరావు, పంజా రాజు, కాకి అనిల్, గోరింట్ల వెంకటేశ్వరరావు, తడికల బుల్లెబ్బాయి, పాసిగంటి సంతోష్, గాదంశెట్టి కిషోర్, కుకడపు సాయి, వంకాయల వినోద్ తదితరులు పాల్గొన్నారు.
ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం చర్ల మండలంలోని మొత్తం 26 గ్రామ పంచాయతీల పరిధిలో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం, తాగునీరు, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.
మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.

# తెలంగాణ రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

– స్థానిక సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలి సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ నాయకులు తమ్మినేని వీరభద్రం.

**నేలకొండపల్లి అక్టోబర్ 17 మీ వార్త ఆర్ సి:**

నేలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం నవంబర్ 15, 16, 17, 18 తేదీలలో నల్లగొండ పట్టణంలో జరిగే అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ నాయకులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ ముఖ్య కార్యకర్తలకు వివిధ సమస్యలపై ఆయన దిశా నిర్దేశం చేశారు. తొలుత స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పార్టీ నాయకులు, కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్యకర్తలు నిత్యం అధ్యయనం చేయాలని తద్వారా సమస్యల పరిష్కారానికి ప్రజలను ఉద్యమ బాట పట్టించాలన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలపై పార్టీ కార్యకర్తలతో చర్చించి ఉద్యమ కార్యచరణ రూపొందించాలన్నారు. పాలేరు నియోజకవర్గంలో రైతులకు అవసరమైన 24 గంటల విద్యుత్ సరఫరాకు బదులుగా కేవలం 12 గంటలు మాత్రమే ఇస్తున్నారని పక్కనే ఉన్న మధిర నియోజకవర్గంలో 24 గంటల కరెంటు నిరంతరాయంగా అందిస్తున్నారని కార్యకర్తలు చెప్పిన విషయంపై ఆయన తీవ్రంగా స్పందించారు. స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతుల సమస్యలపై స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ విషయంపై స్థానిక మంత్రి అందుబాటులో ఉన్నాడా లేదా అనే విషయంపై పత్రికల ద్వారా సమాచారం అందించాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి సాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న రైతులకు 24 గంటల విద్యుత్తు అందించకపోవడంపై పార్టీ కార్యకర్తలు, నాయకులు రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి ప్రజలకు అందించాల్సిన ప్రభుత్వ సంక్షేమ



పథకాలలో అధికారుల ప్రమేయం లేకుండా అంతా తానే జోక్యం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మాత్రమే పథకాలను అందిస్తూ నిజమైన నిరుపేద లబ్ధిదారులకు తీరని అన్యాయం చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పార్టీ కార్యకర్తలు తమ్మినేని దృష్టికి తీసుకొచ్చారు. తద్వారా సంక్షేమ పథకాల అమలులో అర్హులైన లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. పాలేరు పాత కాలువ నీటిని ఇటీవల విడుదల చేసిన అవి చివరి ఆయకట్టు వరకు సరఫరా లేక రైతులు సాగు చేసిన వందలాది ఎకరాలలో వరి పంట నిలువునా ఎండిపోతున్నాయని ఆచర్లగూడెం గ్రామానికి చెందిన రైతు పార్టీ కార్యకర్త అమరబోయిన బిక్షం తమ్మినేనికి విన్నవించారు. పాలేరు పాతకాలవకు సరిపడా నీటిని అందించి ఆయకట్టు చివరి భూములలో రైతులు సాగుచేసిన వరి ఎండిపోకుండా కాపాడాలని కోరారు. స్థానికంగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నతాధికారులతో తాను కూడా మాట్లాడతానని స్థానికంగా పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు ఆందోళనకు పోనుకోవాలని పిలుపునిచ్చారు. నవంబర్ 15న నల్లగొండలో జరిగే తెలంగాణ రైతు సంఘం జాతీయ మహాసభలకు పాలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున రైతులను సమీకరించాలని మహాసభల జయప్రదం కోసం గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి సంఘం జాతీయ నాయకులతో పాటు 2000 మంది వ్యవసాయంలో అనుభవం కలిగిన నిపుణులైన రైతు సోదరులు హాజరవుతున్నారన్నారు. మహాసభలలో దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ మహాసభలలో రైతులు, కూలీలు, కార్మికులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొనేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రావెళ్ళ సుదర్శన్ రావు, రచ్చ నరసింహారావు, భూక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటాచారి, బెల్లం లక్ష్మి, మారుతి కొండలరావు, దండా సూర్యనారాయణ, మందడపు మురళీకృష్ణ, ఎడ్ల తిరుపతిరావు, దేగల వెంకటేశ్వరరావు, బలుసు ప్రమీల, బొడ్డు మధు, మోటాపురం, అనాసాగరం సర్పంచులు ఏలూరి రామారావు, బొడ్డు రాంబాబు, మందడి కోదండ రామారావు, పొన్నం శివరాజు, గుగులోతు వీరు నాయక్, కె.వి చారి, వల్లూరుపల్లి లక్ష్మీనారాయణ, సిరికొండ నాగేశ్వరరావు, అమరబోయిన బిక్షం, తెల్లమేకలు శేషుబాబు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన-2027 ఫేజ్-2 శిక్షణా కార్యక్రమం.

– జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్.

**ఖమ్మం అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**





జనగణన–2027 ప్రక్రియలో భాగంగా జిల్లా పంచాయతీ రీసోర్స్ సెంటర్ భవనం నందు చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు రెండు రోజులు నిర్వహించిన ఫేజ్–2 శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్ అన్నారు. రాబోయే ఫిబ్రవరి 2027 లో జరగనున్న జనగణన క్షేత్రస్థాయి విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాట్లాడుతూ, శిక్షణా తరగతులకు హైదరాబాద్‌లోని సెన్సస్ డైరెక్టరేట్ కార్యాలయం నుండి సెన్సస్ అధికారులు హిమవర్ష, రాజు ముఖ్య శిక్షకులుగా హాజరై, శిక్షణ ఇచ్చినట్లు అన్నారు. జిల్లా పరిధిలోని అన్ని మండలాల తహశీల్దార్ కార్యాలయాలు, మున్సిపాలిటీలు, ఖమ్మం కార్పొరేషన్ పరిధికి చెందిన చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు జనగణన విధివిధానాలపై సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. జనగణన –2027 ప్రక్రియ దేశ ప్రగతికి, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు ఎంతో కీలకమైనదని అన్నారు. ఫిబ్రవరి 2027 లో జరిగే జనగణన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో సేకరించాల్సిన వివరాలు, ఫారాల నమోదు, మొబైల్ యాప్ పోర్టల్ వినియోగం, చార్జ్ రిజిస్టర్ల నిర్వహణ తదితర సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కా ప్రణాళికతో, గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో ఏవైనా సందేహాలుంటే ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకుంటూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రణాళిక విభాగ అధికారులు, సంబంధిత మండల, మున్సిపల్ చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

– న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్.

**కారేపల్లి అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**




పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు యువతకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమని, సమాజ అభివృద్ధికి దోహదపడే నాయకులను ఎన్నుకోవడంలో పట్టభద్రులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకొని, రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత భాగస్వామ్యం కావాలని నర్సింగ్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు.



**కారేపల్లి అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**

స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు, మండల పరిధిలోని రొట్టమాకిరేవు గ్రామానికి చెందిన బొర్రా అచ్చయ్య ఇటీవల మృతిచెందగా దశదినకర్మ శుక్రవారం జరగగా కాంగ్రెస్ నేత గుడిపూడి తిరుమలరావు నేతలు పాల్గొనినివాళులర్పించారు. ఈ సందర్భంగా అచ్చయ్య కుమారుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొర్రా స్వామిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్టకాలంలో వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, రేగులగూడెం సర్పంచ్ మోతే వీరస్వామి, ఉపసర్పంచ్ సత్యనారాయణ, నూకల మోహన్‌రావు, వార్డు సభ్యులు ఇరప నరసింహారావు, గ్రామ పెద్దలు ఇరప బక్కయ్య, చెవుల భద్రయ్య, మద్దబోయిన కోటయ్య, వెంకట నరసయ్య, పాపారావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం పోరాట ఫలితమే కరువు మండలం గా కామేపల్లి.

– రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ.

– అఖిల భారత రైతు మహాసభల ప్రచారం ప్రారంభం.





**కామేపల్లి అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**

రైతు సంఘం పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కామేపల్లి మండలం ను కరువు ప్రాంతం గా ప్రకటించింది అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ అన్నారు. శనివారం కామేపల్లి మండలం పిం జరమండుగు,టేకుల తండా గ్రామాల్లో అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు జయప్రదం కోరుతూ ప్రచార కార్యక్రమం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కామేపల్లి మండలం లో ఉన్న అన్ని చెరువులు,కుంటల క్రింద ఉన్న సాగు భూముల్లో వరి పంట కేవలం ఒక్క చెరువు ఆయకట్టు లోనే సాగు అయింది అని,పత్తి పంట కూడా సకాలంలో వర్షాలు కురవక పోవడంతో దిగుబడులు తక్కువ వస్తున్నాయి అని, మరోవైపు ఎండలు పెరిగి పత్తి కాటా కూడా రావడం లేదు అని ఈ నేపథ్యంలో రైతు సంఘం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, జిల్లా అధికారులకు వినతి పత్రాలు సమర్పించి రైతులను ఆదుకోవాలని చెసిన కృషి ఫలితంగా కామేపల్లి మండలం కరువు మండలాల్లో జాబితాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది అని అన్నారు. ఎకరాకు ఇరవై ఐదు వేల రూపాయలు పరిహారం రైతులకు అందించాలి అని డిమాండ్ చేశారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు నవంబర్ 15 నుంచి 18 వరకు నల్గొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయి అని మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం, కిన్నెర రామచంద్రయ్య, కాటనేని కృష్ణమూర్తి, ఇంజం వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, కాటినేని వెంకటేశ్వరరావు, ఏపూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జేవీఆర్ ఓసీలో దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు.



**సత్తుపల్లి అక్టోబర్ 17 మీ వార్త టౌన్ రిపోర్టర్:**

సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాత అమ్మవారిని ఐఎన్టీయూసీ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జేవీఆర్ ఓసీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లవేళలా ఉండాలని, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో పాటు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సింగరేణి కార్మికులందరినీ అమ్మవారు చల్లగా చూడాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.అనంతరం నిర్వహించిన సహపంక్తి భోజన కార్యక్రమంలో కోటేశ్వరరావు పాల్గొని నాయకులు, కార్మికులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పొట్టి కిరణ్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు జగదీష్ మరాటి, శ్రీధర్, టెంపుల్ కమిటీ సభ్యుడు రాము, మైన్స్ కమిటీ సభ్యులు రమేష్, సందీప్, రాంచందర్,తిరుమలరావు, రవి, ఇక్బాల్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయములు బ్రహ్మోత్సవాలు.



**నేలకొండపల్లి అక్టోబర్ 17 మీ వార్త ఆర్ సి:**

నేలకొండపల్లి దసరా ఉత్సవాల సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారా బ్రహ్మోత్సవాలు సందర్భంగా కల్యాణం అనంతరం ఈరోజు గరుడ సేవకు బయలుదేరిన వెంకటేశ్వర్ల స్వామి ఈ కార్యక్రమంలో తూపు రాణి మధుసూదనాచార్యులు పూజారి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కామేపల్లి మండలం లో విస్తృతంగా పర్యటించిన పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్.

- క్షేత్రస్థాయిలో విబి జీ రాం జీ పనులు పర్యవేక్షణ.
- ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలికి 120 రోజులు పని కల్పించాలి.
- ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం తప్పనిసరి.
- పంట కుంటలు,సోక్ ఫీట్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.
- పిఆర్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత పిలుపు.

**కామేపల్లి అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**






కామేపల్లి మండలం లో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత, డిపిఓ వినోద్ కుమార్, డి ఆర్ డి ఓ శ్రీరామ్, కల్లూరు సబ్ డివిజన్ ఏపీ డి చలపతిరావు, డి ఎల్ పి ఓ లు రాంబాబు, విజయలక్ష్మి శనివారం ఆకస్మికంగా విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కొమ్మినేపల్లి చెరువులో చేపట్టిన అభివృద్ధి పనులు, పొన్నెకల్లులో ఫారం పాండ్, ముచ్చర్లలో కమ్యూనిటీ సోక్ పిట్, మద్దులపల్లిలో డ్రైన్ సోక్ పిట్ లను పరిశీలించారు. ఆయా పంచాయతీల సర్పంచులు దారావత్ అనురాధ, జాటోత్ జాయ్ లూసి, పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు సామ మోహన్ రెడ్డి లతో కలసి ఆయా పనులను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డిప్యూటీ కమిషనర్ విద్యాలత మాట్లాడారు.ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించాలని, ప్రతి పొలంలో పంట కుంట నిర్మించాలని కోరారు. కమ్యూనిటీ సోక్ పిట్, డ్రైన్ సోక్ ఫీట్లను మరింత వేగవంతంగా నిర్మించాలని కోరారు.ఎల్ ని నో పరిస్థితుల దృష్ట్యా జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలికి 120 రోజులు పని కల్పించాలని కోరారు. చేతినిండా పని కల్పించి కడుపునిండా అన్నం పెట్టి ఆదుకోవాలని కోరారు. కూలీల ఆర్థిక పరిస్థితి, జీవనోపాధుల పెంపుదలకు కృషి చేయాలని కోరారు.విబి జీ రాం జీ పథకంలో పటిష్టంగా అమలు చేయాలని అధికారులను కోరారు. పథకంను కూలీలు,పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూలీలు చేసే శ్రమను బట్టే తగిన వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఎంపీ ఓ వి వి ఎస్ శాస్త్రి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీస్ టెక్నికల్ అసిస్టెంట్లు, జాస్తిపల్లి, పొన్నెకల్లు, ముచ్చర్ల, మద్దులపల్లి ఫీల్డ్ అసిస్టెంట్లు బత్తుల రాంబాబు, మాలోత్ రాజేష్, మంజుల, పడిగ ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యసేవలు అందించడమే లక్ష్యం.

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు.

**ఖమ్మం అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**






రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రమాద మరణాలను తగ్గించడం, బాధితులకు సకాలంలో నాణ్యమైన అత్యవసర వైద్యసేవలు అందించడం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఖమ్మం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు సూచించారు.ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్య ప్రతినిధులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడటంలో ప్రతి ఆసుపత్రి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు పథకాల అమలుపై సూచనలు చేశారు.ప్రమాద వివరాల నమోదు: రోడ్డు ప్రమాద బాధితుల వివరాలు, గాయాల తీవ్రత, ఆసుపత్రిలో చేరిన సమయం తదితర సమాచారాన్ని సంబంధిత అంతర్జాల వేదికలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలి. పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్య శాఖల మధ్య సమన్వయంతో సమాచారాన్ని నమోదు చేసి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు సహకరించాలి.నగదు రహిత అత్యవసర వైద్య చికిత్స: ప్రధానమంత్రి రహత్ పథకం కింద రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక ఇబ్బందుల కారణంగా అత్యవసర చికిత్స నిలిచిపోకుండా, అర్హత నిబంధనల ప్రకారం ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స అందించే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. ఆసుపత్రులు సంబంధిత అంతర్జాల ప్రవేశ సదుపాయాలను తనిఖీ చేసి, బాధితుల గుర్తింపు సంఖ్యలను, చికిత్స నమోదు సంఖ్యలను అనుసంధానం చేస్తూ నిర్ణీత గడువులోగా వైద్య ఖర్చుల పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలి.రహ-వీర్ పథకం రోడ్డు ప్రమాదం జరిగిన మొదటి గంటలోపు బాధితులను ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడేందుకు సహకరించే మంచి మనసున్న వ్యక్తులకు నిబంధనల ప్రకారం రూ.25,000 నగదు ప్రోత్సాహకం అందించే పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. అర్హులైన వ్యక్తుల వివరాలను సక్రమంగా నమోదు చేసి, వారి ధ్రువీకరణ ప్రక్రియలో సంబంధిత అధికారులకు సహకరించాలని ఆసుపత్రి యాజమాన్యాలకు సూచించారు.ప్రతి ఆసుపత్రి ఒక బాధ్యతాయుత అధికారిని నియమించుకుని, పెండింగ్‌లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని డా. రామారావు ఆదేశించారు. ఈ పథకాల అమలును కేవలం నమోదు ప్రక్రియగా కాకుండా, విలువైన ప్రాణాలను కాపాడే సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. అన్ని ఆసుపత్రులు సమన్వయంతో పనిచేసి ఖమ్మం జిల్లాను రోడ్డు ప్రమాద మరణాలు తగ్గిన ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్య ప్రతినిధులు, ప్రాజెక్టు నిర్వాహకుడు హరిబాబు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డా. పి. సతీష్, ఆరోగ్యశ్రీ జిల్లా నిర్వాహకుడు పి. శ్రీనివాస్, ఆరోగ్యశ్రీ బృంద నాయకుడు బి. లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి.





- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.
- ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించాలి.
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి.

**ఖమ్మం అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ ఐడీఓసీ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న విచారణలను పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని తెలిపారు.ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, బూత్ స్థాయి అధికారులు బీఎల్ఓలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు.ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హుల నమోదు, ద్వంద్వ నమోదులు లేకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని దరఖాస్తులు, ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక పత్రాల రూపంలో సక్రమంగా నిర్వహించి, భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, దరఖాస్తుదారుల అసలు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేసి అర్హతలను నిర్ధారించాలని సూచించారు.నకిలీ, తప్పుడు, ద్వంద్వ దరఖాస్తులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో 5734 ఫారం-6 లు,394 ఫారం-7 లు, 6563 ఫారం-8 దరఖాస్తులు పెండింగులో ఉన్నట్లు, త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో శిక్షణా సహాయ కలెక్టర్ పారస్ కుమార్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎలక్షన్ విభాగ పర్యవేక్షకులు ఎం. ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కపాస్ కిసాన్ యాఫ్ ద్వారానే పత్తి కొనుగోలు.

- ప్రైవేట్ వ్యాపారులకు లైసెన్సు తప్పనిసరి -
జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్.

**కారేపల్లి అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**




రైతు పత్తి కొనుగోలు కోసం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రూపొందించిన కపాస్ కిసాన్ యాప్ ద్వారానే ప్రతి కొనుగోలు చేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్ అన్నారు. ఇల్లందు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లి ప్రియా కోటక్ జిన్నింగ్ మిల్ లో ఏర్పాటు చేయబోయే సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించారు. పత్తిని నిల్వ చేసే గోదాము జిన్నింగ్ యంత్రాలను ఆయన పరిశీలించారు. తీసే కొనుగోలు కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ అధికారి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ అందించడానికి సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పత్తి క్వింటాకు ఏ గ్రేడ్‌కు మద్దతు ధర రూ.8,667 సాధారణ రకానికి రూ.8,267 కొనుగోలు చేయనుందన్నారు. సీసీఐ నిబంధనలకు అనుగుణంగా తేమశాతం 8-12 శాతం లోపు ఉండాలన్నారు. తేమ శాతం తగ్గే కొద్దీ ధర పెరుగుదల ఉంటుందన్నారు. కపాస్ కిసాన్ యాఫ్ ద్వారా రైతులు కనీస మద్దతు ధర కింద పత్తిని సులభంగా విక్రయించవచ్చన్నారు. రైతుల నుండి పంట ఉత్పత్తుల కొనుగోలుదారులు తప్పనిసరిగా లైసెన్సు పొందాలని సూచించారు. లైసెన్స్ లేని వ్యాపారులపై దాడులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయదలిచిన వ్యాపారులు, మార్కెట్ కమిటీ నుండి లైసెన్స్ పొందిన తర్వాతనే ఉత్పత్తుల కొనుగోలు, నిల్వలు చేసుకోవాలని తెలిపారు. లైసెన్స్ లేకుండా పంట ఉత్పత్తులు కొనుగోలు చేసే వ్యాపారులపై తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు, పశువుల మార్కెట్ల చట్టం1966 ప్రకారం శిక్షార్హులన్నారు. లైసెన్స్ కోసం మార్కెట్ కమిటీ కార్యదర్శి సంప్రదించాలని కోరారు. సిసిఐ ద్వారా అమ్మకం చేరుకున్న రైతులు వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 18005995779, 8897281111 సంప్రదించాలని కోరారు.

వార్త
తెలుగు డిజిటల్ దినపత్రిక



# టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు.

– భారీ బతుకమ్మల తో ప్రత్యేక ఆకర్షణ మహిళా ఉద్యోగుల కోలాటాలు, నృత్యాలతో సందడిగా మారిన యూనియన్ కార్యాలయం.

– వెన్న ముద్దల బతుకమ్మ సందర్భంగా భక్తిశ్రద్ధలతో గౌరీదేవికి పూజలు.

**ఖమ్మం అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**

ఆడబిడ్డల ఆత్మగౌరవ ప్రతీకగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటుతూ టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా యూనియన్ కార్యాలయంలో ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గౌరీదేవికి పూజలు నిర్వహించారు. ముందుగా పసుపు, కుంకుమ, వివిధ రకాల రంగురంగుల పుష్పాలతో అమ్మవారిని అలంకరించి, దీపారాధన చేశారు. వెన్న ముద్దల బతుకమ్మ సందర్భంగా ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.మహిళా ఉద్యోగులు తమ ఇళ్లలో సంప్రదాయబద్ధంగా పేర్చిన బతుకమ్మలను యూనియన్ కార్యాలయానికి తీసుకొచ్చి కొలువుదీర్చారు. పూలతో అందంగా పేర్చిన భారీ బతుకమ్మలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ, నృత్యాలతో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా సంబురాల్లో పాల్గొన్నారు. జానపద గీతాలు, పూల పరిమళాలు, ఆటపాటలతో యూనియన్ కార్యాలయం పండుగ శోభను సంతరించుకుంది. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడంతో కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో కోలాహలంగా సాగింది. వెజిటేబుల్ మార్కెట్ మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిసింది. వేడుకల ప్రారంభ సమయంలో ప్రకృతి దీవెనన్నట్లుగా చిరుజల్లులు పులకరింపజేశాయి. వేడుకలకు హాజరైన వారికి నిర్వాహకులు అల్పాహార ఏర్పాట్లు చేశారు.టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, టీజీఈ జేఏసీ జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి, ప్రకృతితో మనకున్న విడదీయలేని అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగ మన ప్రాంత ప్రత్యేకతను, పల్లె జీవన వైభవాన్ని, పూలతో ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటిచెబుతుందని అన్నారు. పూలను పూజిస్తూ గౌరీదేవిని ఆరాధించడం ద్వారా ప్రకృతి పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేయడమే కాకుండా, కుటుంబాల్లో సుఖసంతోషాలు, సమాజంలో ఐక్యత, ప్రజల జీవితాల్లో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని మహిళలు ఆకాంక్షిస్తారని తెలిపారు.





ఎనిమిదో రోజు వెన్న ముద్దల బతుకమ్మను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం తెలంగాణ సంప్రదాయాల్లో విశిష్టమైన భాగమని, ఈ సందర్భంగా మహిళలు పసుపు, కుంకుమ, పుష్పాలతో గౌరీదేవిని పూజించి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలకు నిదర్శనమని అన్నారు. ఆధునిక జీవనశైలిలో ఉద్యోగ, కుటుంబ బాధ్యతలతో నిరంతరం బిజీగా ఉండే మహిళా ఉద్యోగులు ఇలాంటి పండుగల ద్వారా తమ సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులు, సహోద్యోగులతో ఆత్మీయంగా గడపడం ఆనందదాయకమనిపేర్కొన్నారు.ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారిక బతుకమ్మ సంబురాల్లో భాగంగా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తూనే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని, పరస్పర సహకారాన్ని పెంపొందించడంతో పాటు మహిళా ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపుతాయని అన్నారు. మహిళా ఉద్యోగుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి సంక్షేమానికి అవసరమైన కార్యక్రమాలను చేపట్టడంలో యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మన పండుగల విశిష్టతను యువతకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, పాడిపంటల సమృద్ధిని తీసుకురావాలని, మహిళలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఉద్యోగుల ఐక్యతకు సాంస్కృతిక వేడుకలు దోహదం కొణిదెన శ్రీనివాస్.టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, కుటుంబ అనుబంధాలకు, సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంప్రదాయాల పట్ల ఉన్న మమకారాన్ని చాటడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు వారిలో సోదరభావం, ఆత్మీయతను పెంపొందించేందుకు యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ఏటా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా నాయకులు, ఉద్యోగులు, మహిళా విభాగం సమన్వయంతో కార్యక్రమం విజయవంతమైందని చెప్పారు. ఇలాంటి వేడుకలు ఉద్యోగుల మధ్య స్నేహసంబంధాలను బలోపేతం చేస్తాయని అన్నారు.మహిళా ఉద్యోగుల్లో నూతనోత్సాహం నింపిన బతుకమ్మ జి.మృదులటీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా మహిళా విభాగం కన్వీనర్ జి.మృదుల మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగ, కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వహించే మహిళలకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని, నూతనోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. మహిళా ఉద్యోగులంతా ఐక్యతతో ముందుకు సాగుతూ ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ మహిళల్లో ఆత్మీయతను, ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. వేడుకల నిర్వహణకు సహకరించిన యూనియన్ నాయకులు, ఉద్యోగులు, మహిళా ప్రతినిధులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీవోస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, అసోసియేటెడ్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, టీఎన్జీవోస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్, జిల్లా కోశాధికారి వల్లపు వెంకన్న, అసోసియేట్ అధ్యక్షుడు కొమరగిరి దుర్గాప్రసాద్, శేష ప్రసాద్, టీఎన్జీవోస్ ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, అస్లాం ఖాన్, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, భూస చంద్రశేఖర్, హరికృష్ణ కోణార్, నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకరాచారి, డ్రైవర్ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, మహిళా ఉద్యోగ ప్రతినిధులు లలిత కుమారి, రాధికా రెడ్డి, ఎన్. విజయ, కోమలి, సుబ్బమ్మ, టీఎన్జీవోస్ నాయకులు గుర్రం శ్రీనివాసరావు, మెట్టు వీరయ్య, ప్రసాద్, విజయ్, ఏ.సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు, బుర్రి నాగేశ్వరరావు, రవి, అంజమ్మ, నరేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల కోసం గర్జించిన గిరిజనులు.

– చర్ల తహసీల్దార్ కార్యాలయం ముట్టడి.. ఐదవ షెడ్యూల్, 1/70 చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని తుడుం దెబ్బ డిమాండ్.

**చర్ల అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**

ఆదివాసీల హక్కులు, భూములు, సహజ వనరులను పరిరక్షించాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసులు కన్నెర్ర చేశారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో భారీ ఆందోళన నిర్వహించారు. తుడుం దెబ్బ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ చేపట్టి, అనంతరం కార్యాలయాన్ని ముట్టడించారు. ఆదివాసీల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, ఏజెన్సీ ప్రాంతంలో అమలులో ఉన్న ప్రత్యేక చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని నినదించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ పరిధిలో ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. భూమి, అడవి, సహజ వనరులపై ఆదివాసులకు ఉన్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. చర్ల మండలంలో అనేక భూ సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోవడం లేదని, సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీల భూములకు రక్షణ కల్పించాలి చర్ల మండలంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి, అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకోవాలని తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు భూముల బదలాయింపును నియంత్రించే 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. గ్రామసభలకు అధికారాలు కల్పించే 1996 పీసా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అటవీ హక్కుల చట్టం-2006 ప్రకారం అర్హులైన ఆదివాసులకు పోడు భూముల హక్కు పత్రాలు మంజూరు చేయాలని, తరతరాలుగా అటవీ ప్రాంతాలపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీల భూములు, అడవులు, సహజ వనరులను పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలపై విచారణ చేపట్టాలి గతంలో జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్న నకిలీ ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసీ విద్యార్థులకు అవసరమైన ఆదాయ, ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలను సకాలంలో మంజూరు చేయాలని కోరారు.






చర్ల మండల కేంద్రంలోని సర్వే నంబర్ 117లో ప్రభుత్వ భూములను గుర్తించేలా రెవెన్యూ బోర్డులు ఏర్పాటు చేయాలని, చర్ల గ్రామకంఠంలోని ప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గోదావరి లంక భూములు, రేగడి భూముల ఆక్రమణలపై వచ్చిన ఆరోపణలను విచారించి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం బాధ్యులపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం ఆదివాసీల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని చర్ల తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌కు తుడుం దెబ్బ నాయకులు అందజేశారు. మండలంలోని భూ సమస్యలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, పోడు భూముల హక్కు పత్రాలు, కుల ధ్రువీకరణ పత్రాల జారీ తదితర అంశాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి, పరిష్కారానికి చర్యలు తీసుకునేలా సిఫారసు చేయాలని కోరారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణ చట్టాలు క్షేత్రస్థాయిలో అమలు కాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఆదివాసీ గొండ్వాన రాష్ట్ర ఏర్పాటు డిమాండ్‌పైనా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**భారీగా తరలివచ్చిన ఆదివాసులు.**

ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర సీనియర్ నాయకుడు తాటి రామకృష్ణ, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇర్ప ప్రకాష్ దొర, చర్ల మండల అధ్యక్షుడు పూనెం రవికిరణ్, దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు పర్శిక గోపాల్, ప్రధాన కార్యదర్శి కోరం బిక్షపతి, ఉపాధ్యక్షులు తుర్రం ఆదినారాయణ, పురిటి ప్రశాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాస్, దబ్బా అనిల్ కుమార్, కణితి రామారావు, కుర్నాపల్లి సర్పంచ్ శ్యామల తిరుపతి, సోడి రవీంద్ర, సోడి సందీప్, సరేం సందీప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తిప్పాపురం, కుర్నాపల్లి, లింగాపురం పాడు గ్రామాలకు చెందిన ప్రజలు, మాజీ మరియు ప్రస్తుత ప్రజాప్రతినిధులు, ఆదివాసీ యువత, మహిళలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళనకు మద్దతు తెలిపారు.

## తెలంగాణ అడబిడ్డల పండుగ బతుకమ్మ.

– టీడీపీ కార్యాలయంలో ఘనంగా వెన్నెముద్ద బతుకమ్మ వేడుకలు.





**ఖమ్మం అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయ బంధం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ ఖమ్మం టీడీపీ కార్యాలయ ప్రాంగణంలో ఎనిమిదోవ రోజు వెన్నెముద్ద బతుకమ్మ వేడుకలను మహిళా కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఖమ్మం జిల్లా టిడిపి నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మలను అందంగా పేర్చి, గౌరమ్మకు పసుపు, కుంకుమ, పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రసాదాలు సమర్పించి, గౌరమ్మ ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

## తేగడలో వైభవంగా విజయదశమి నవరాత్రి ఉత్సవాలు.

– ఏడో రోజు లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు.. చండీ హోమం, అన్నప్రసాద వితరణ.



**చర్ల అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలోని శనివారం శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో విజయదశమి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఏడో రోజు అమ్మవారిని లక్ష్మీదేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

**వైభవంగా చండీ హోమం.**

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోకకల్యాణం, గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ పూజా కార్యక్రమాలు చేపట్టారు. వేదమంత్రాలు, నడుమ జరిగిన పూజా కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

**దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ.**

చండీ హోమం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దాతలు అందించిన విరాళాలు, గ్రామస్తుల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలు, పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**గ్రామంలో పండుగ వాతావరణం.**

తేగడ గ్రామంలో విజయదశమి నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతుండటంతో గ్రామమంతా పండుగ శోభను సంతరించుకుంది. ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, గ్రామ పెద్దలు, యువకులు ఉత్సవాల నిర్వహణలో సహకరిస్తున్నారు. భక్తుల భాగస్వామ్యంతో పూజా కార్యక్రమాలు వైభవంగా సాగుతున్నాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని భక్తులు ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాల ద్వారా భక్తిభావం, ఆధ్యాత్మిక చింతనతో పాటు గ్రామ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

## పింజరమడుగు లో బతుకమ్మ ఉత్సవాలతో సందడి.

– బతుకమ్మ గొప్పతనాన్ని చాటి చెప్పిన మహిళలు.

– ఆనందంతో పాటు ఆధ్యాత్మికతను నింపిన పూల పండుగ బతుకమ్మ: దేగల రాంబాబు.



**కామేపల్లి అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం పింజరమడు గ్రామం లోని పాండవుల వారి గుడి సెంటర్ లో బతుకమ్మ ఉత్సవాలను సాంప్రదాయ బద్ధంగా,అత్యంత భక్తిశ్రద్ధల తో శనివారం రాత్రి నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ సంబరా లను నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సాంప్రదాయ ఆటపాటలతో సంబరాలను నిర్వహించారు. మహిళలు ఉత్సవాలలో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు.దేగల రాంబాబు ఆధ్వర్యంలో పింజరమడుగు యూత్ సారథ్యంలో వైభవంగా నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో గ్రామ పెద్దలు గుజ్జర్లపూడి రాంబాబు, వింజం నాగభూషణం, కిన్నెర రామచంద్రయ్య, యూత్ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి.





**కామేపల్లి అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో శనివారం నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషనర్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొని దుర్గామాతకు పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిన్నెర సుజాత, మాజీ సర్పంచ్ కిన్నెర నాగయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు వరద వేణు,చిలువేరు యుగంధర్ ,వడ్డబోయిన తనుష్, వడ్డబోయిన మనోహర్, కుడిమల్ల సాయి, బోయపల్లి అభి, వచ్చాముఖేష్, వచ్చా రోహిత్, రావూరి సాయి, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళాలు, వివో సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## మద్దులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో పండుగ వాతావరణం లో బతుకమ్మ సంబరాలు.

- బతుకమ్మ ఆడిన సర్పంచ్ పడిగ నాగమణి.

**కామేపల్లి అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో శనివారం





పండుగ వాతావరణం లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సర్పంచ్ పడిగ నాగమణి, ఉపసర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కె.విక్రం ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి సర్పంచ్ పడిగ నాగమణి బతుకమ్మ ఆడారు. ఈ బతుకమ్మ సంబరాలలో వార్డు సభ్యులు,గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## కువ్వారపు సరిత చేసిన నిరాధారమైన ఆరోపణలపై ఇల్లందు సీడీపీఓ గా నావివరణ.



**ఇల్లందు అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:** కొన్ని వార్త పత్రికలు మరియు సామాజిక మాధ్యమాలలో కువ్వారపు సరిత అనే మహిళ నాపై మా కార్యాలయ పనితీరుపై చేసిన ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారమైనవి మరియు వాస్తవవిరుద్ధమైనవని ఇల్లందు ప్రాజెక్ట్ మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణిగా నేను కానీ మా కార్యాలయ సిబ్బంది కానీ విధి నిర్వహణలో ఎల్లప్పుడూ నిష్పక్షపాతంగా, అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తున్నాము. కువ్వారపు సరిత మాపై తప్పుడు ఆరోపణలు చెయ్యకుండా, తగిన ఆధారాలు ఉంటే మీడియా ముందర లేదా అధికారుల ముందర ప్రదర్శించాలి కానీ. ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగులమైన మా ప్రతిష్ఠకు భంగం కలిగించాలని చూస్తే ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోము. స్థానికంగా జరిపిన ప్రాథమిక విచారణలో కువ్వారపు సరిత స్థానికురాలు కాదని తేలింది. అంతేకాకుండా, గౌరవ ఇల్లందు తహసీల్దార్ గారి విచారణలోనూ ఆమె స్థానికురాలు కాదనే విషయం అధికారికంగా నిర్ధారణ అయింది. కేవలం స్వార్థ ప్రయోజనాల కోసమే ఆమె ఇటువంటి పుకార్లు సృష్టిస్తోంది. ఆధారాలు లేని ఇటువంటి అబద్ధపు, అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలు మీడియా మిత్రులు నిజానిజాలు గ్రహించి ఇటువంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని సీడీపీఓ గా విజ్ఞప్తి.

# శ్రీ వాణి విద్యానికేతన్‌లో ఘనంగా గీతా జయంతి బ్రోచర్ ఆవిష్కరణ.

- భగవద్గీత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం.

**చర్ల, అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**

భగవద్గీత బోధనలు మానవ జీవితానికి మార్గదర్శకమని, ధర్మం, కర్తవ్యం, ఆత్మవిశ్వాసం, నైతిక విలువలను పెంపొందించడంలో గీతా సందేశం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని పలువురు పేర్కొన్నారు. గీతా జయంతిని పురస్కరించుకుని శ్రీ వాణి విద్యానికేతన్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించనున్న శ్రీ మద్భగవద్గీత జయంతి మహోత్సవం కు సంబంధించిన బ్రోచర్‌ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు.

విశ్రాంత ఉపాధ్యాయులు బి.వి.ఎస్.ఎల్. నరసింహారావు చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భగవద్గీతలోని గొప్ప సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో గర్వకారణమని అన్నారు. నేటి సమాజంలో గీతా బోధనలు ప్రతి ఒక్కరికీ అవసరమని,





ముఖ్యంగా యువత ధర్మం, కర్తవ్యం, మానవీయ విలువలను అలవర్చుకోవడానికి భగవద్గీత మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**డిసెంబర్ 20న గీతా జయంతి మహోత్సవం.**

బ్రోచర్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, డిసెంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు గీతా జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు . డిసెంబర్ 20న ప్రధాన గీతా జయంతి మహోత్సవం జరగనుంది. ఈ వేడుకల్లో భాగంగా భగవద్గీత పారాయణం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, ధార్మిక కార్యక్రమాలతో ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త శేశెట్టి సాంబశివరావు, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు, చింతా నాగబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో హిందూ బంధువులు, మహిళలు పాల్గొని కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. భగవద్గీతలోని జీవన సత్యాలను ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంతో పాటు, ధార్మిక చింతనను పెంపొందించి సమాజంలో సద్భావన, నైతిక విలువలను బలోపేతం చేయడమే ఈ మహోత్సవం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# తేగడలో బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లుకు ముస్తాబవుతున్న పంచాయతీ.

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు.. వీధి దీపాల ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి.

**చర్ల అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామ పంచాయతీలో బతుకమ్మ నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకొని పంచాయతీ సిబ్బంది, పాలకమండలి ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది గ్రామ పెద్దలు తాలి పేరు వంతెన వద్ద ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు వచ్చే మహిళలు, భక్తులు, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నిమజ్జనానికి వెళ్లే మార్గాల్లో రాత్రివేళ సైతం ప్రజలకు ఇబ్బందులు ఎదురుకాకుండా వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. నిమజ్జన ప్రాంతానికి వెళ్లే దారులను పరిశీలిస్తూ, భక్తులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో వేడుకలు నిర్వహించుకుంటారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో నిమజ్జన కార్యక్రమం



సజావుగా జరిగేలా పంచాయతీ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం వెల్లివిరిసేలా, నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది, పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు సమన్వయంతో ఏర్పాట్లలో పాల్గొంటున్నారు. బతుకమ్మ నిమజ్జనోత్సవం విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని వారు కోరుతున్నారు.

# కామేపల్లి లో కోలాహాలంగా బతుకమ్మ సంబరాలు.

- ఆడి పాడి సందడి చేసిన సిడిపిఓ, ఏవో, ఏపీవో, మహిళ ఉద్యోగులు.
- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ సంబరాలు.
- డిప్యూటీ కమిషనర్ విద్యాలత, ఏపిడి విజయలక్ష్మి.
- మహిళల్లో ఆనందాన్ని నింపిన పూల పండుగ బతుకమ్మ.
- ఎంపీడీవో సోంలాల్, ఎంపీవో శాస్త్రి.





**కామేపల్లి, అక్టోబర్ 17 మీ వార్త ప్రతినిధి:**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాల ను కామేపల్లి రైతు వేదిక ఆవరణంలో శనివారం కోలాహాలంగా పండుగ వాతావరణం లో జరుపుకున్నారు.తీరక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.మండల ప్రజా పరిషత్, ఐసిడిఎస్, వ్యవసాయ శాఖ, సెర్ప్ సంయుక్తంగా ఎంపీడీవో సోంలాల్ ఆధ్వర్యంలో సంబరాలను నిర్వహించారు.ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా, ఏవో బి. తారా దేవి, ఏపీవో అద్దంకి శ్రీ రాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.వరలక్ష్మి, మండల ప్రజా పరిషత్ కు చెందిన టైపిస్ట్ క్రాంతి కుమారి,పంచాయతీ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, సెర్ప్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల బాయ్ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడి సందడి చేశారు.సాంప్రదా య నృత్యాలతో ఓలెత్తించి ఆనందాన్ని పంచుకున్నారు. ప్రకృతి పూల పండుగ బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు చాటి చెప్పడంతో పాటు మహిళల్లో ఎంతగానో ఉత్సాహన్ని నింపిందని ఈ సందర్భంగా పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత, డిపిఓ వినోద్ కుమార్, డి ఆర్ డి ఓ శ్రీరామ్, డి ఎల్ పి ఓ రాంబాబు, ఏపీడి విజయలక్ష్మి, చలపతిరావు, ఎంపీడీవో సోంలాల్, ఎంపీఓ వీవిఎస్ శాస్త్రి, మండల ప్రజా పరిషత్ పర్యవేక్షకులు తన్నీరు నరేందర్, సీనియర్ అసిస్టెంట్ పాపారావు, ఏపీఎం వెంకటరామారావు, ఈసీ దామాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# న్యాయ కళాశాల కోసం రిలే నిరాహార దీక్షలు.

- 6వ రోజు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించిన గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర.

**భద్రాచలం అక్టోబర్ 17 మన మీ వార్త:** గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటీడీఏ ఎదుట భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం నాటికి 6వ రోజు రిలే నిరాహార దీక్షలను గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర ప్రారంభించి ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు న్యాయ కళాశాల తోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. స్వతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఆదివాసి భూ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆదివాసీల భూ సమస్యలు పరిష్కారానికి ఏకైక మార్గం భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఒకటే మార్గమని ఆయన అన్నారు 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రాజ్యాంగంలో ఆదివాసీలకు ప్రత్యేకంగా కల్పించబడిన ఆదివాసీల చట్టాన్ని రద్దు చేయాలని కొంతమంది గిరిజనేతరులు మాట్లాడుతుంటే కనీసం కూడా ఆదివాసి ప్రజాప్రతినిధులు ఖండించడం లేదని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు ఆదివాసి రిజర్వేషన్ తోనే ఆదివాసి ప్రజా ప్రతినిధులుగా చలామణి అవుతూనే ఆదివాసి చట్టాన్ని రద్దు చేయాలని గిరిజనేతర్లు మాట్లాడుతుంటే నోట్లో నాలుక లేనట్టుగా ఆదివాసి ప్రజా ప్రతినిధులు ఉంటున్నారని ఎందుకు మౌనంగా ఉంటున్నారు ఆదివాసీలకు సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఆరు రోజుల నుండి ఆదివాసి చట్టాలను ఆదివాసి భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు సోంది వీరయ్య రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ కనీసం కూడా ఐటిడిఏ అధికారులు స్పందించలేకపోవడం చాలా బాధాకరమని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు ఏజెన్సీ ప్రాంతంలో 1/70 పిసా చట్టాలను పటిష్టంగా అమలు చేసి ఆదివాసి భూములకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు కోసం దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ దీక్షలో జీఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు సోంది వీరయ్య, జిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు



పాయం సత్యనారాయణ, జి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జనార్ధన్, జీఎస్పీ నాయకులు సన్నాసి సుబ్బయ్య, కారం మల్లయ్య, గుండి పుల్లయ్య, సోడి కోటేశ్వరరావు, సోయం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ కళాశాల కోసం రిలే నిరాహార దీక్షలు.

**– 6వ రోజు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించిన గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర.**

**భద్రాచలం అక్టోబర్ 17 మన మీ వార్త:**

గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటీడీఏ ఎదుట భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం నాటికి 6వ రోజు రిలే నిరాహార దీక్షలను గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర ప్రారంభించి ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు న్యాయ కళాశాల తోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. స్వతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఆదివాసి భూ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆదివాసీల భూ సమస్యలు పరిష్కారానికి ఏకైక మార్గం భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఒకటే మార్గమని ఆయన అన్నారు 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రాజ్యాంగంలో ఆదివాసీలకు ప్రత్యేకంగా కల్పించబడిన ఆదివాసీల చట్టాన్ని రద్దు చేయాలని కొంతమంది గిరిజనేతరులు మాట్లాడుతుంటే కనీసం కూడా ఆదివాసి ప్రజాప్రతినిధులు ఖండించడం లేదని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు ఆదివాసి రిజర్వేషన్ తోనే ఆదివాసి ప్రజా ప్రతినిధులుగా చలామణి అవుతూనే ఆదివాసి చట్టాన్ని రద్దు చేయాలని గిరిజనేతర్లు మాట్లాడుతుంటే నోట్లో నాలుక లేనట్టుగా ఆదివాసి ప్రజా ప్రతినిధులు ఉంటున్నారని ఎందుకు మౌనంగా ఉంటున్నారు ఆదివాసీలకు సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఆరు రోజుల నుండి ఆదివాసి చట్టాలను ఆదివాసి భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు సోంది వీరయ్య రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ కనీసం కూడా ఐటిడిఏ అధికారులు స్పందించలేకపోవడం చాలా బాధాకరమని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు



ఏజెన్సీ ప్రాంతంలో 1/70 పిసా చట్టాలను పటిష్టంగా అమలు చేసి ఆదివాసి భూములకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు కోసం దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ దీక్షలో జీఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు సోంది వీరయ్య జిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ జి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జనార్ధన్. జీఎస్పీ నాయకులు సన్నాసి సుబ్బయ్య కారం మల్లయ్య గుండి పుల్లయ్య సోడి కోటేశ్వరరావు సోయం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలలోని గ్రామ మహిళలకు ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

**– ఐటీడీఏ పీవో బి రాహుల్ మరియు సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట.**

**– గిరిజన గ్రామాలలోని గ్రామ మహిళలకు మరియు ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.**

**– ఐటీడీఏ పీవో బి రాహుల్ మరియు సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట.**

**– గిరిజన గ్రామాలలోని గ్రామ మహిళలకు ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.**

**– ఐటీడీఏ పీవో బి రాహుల్ సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట.**

**భద్రాచలం అక్టోబర్ 17 మన మీ వార్త:**

ఐటీడీఏ మరియు డివిజన్ పరిధిలోని ఆదివాసి గిరిజన గ్రామాలలో గిరిజన కుటుంబాలకు ముఖ్యంగా గిరిజన మహిళలకు, ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట శనివారం నాడు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో సద్దుల బతుకమ్మ పండుగ అనేది చాలా పవిత్రమైన పండుగని బతుకమ్మ వేడుకలు ప్రారంభమైన రోజు నుండి ప్రతిరోజు మహిళలు వివిధ అలంకరణలతో వివిధ రూపాలతో బతుకమ్మలను తయారుచేసి చిన్న పెద్ద అందరు కలిసి చాలా సంతోషంగా పాటలు పాడుతూ బతుకమ్మల ఆటలు ఆడి ఒకరినొకరు సంతోషాన్ని పంచుకుంటారని చివరి రోజు తిరొక్క పువ్వులతో బతుకమ్మను చేసి ఊరంతా ఒకచోటికి చేరి గౌరమ్మను పూజించుకునే గొప్ప పండుగని,సద్దుల బతుకమ్మ ను తయారుచేసి అందరూ ఒకచోట గుమిగూడి ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ పెద్ద ఎత్తున ఊరేగింపుతో బతుకమ్మలను నిమజ్జనం చేసి సంతోషంగా గడుపుతారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిధిలో వివిధ శాఖలలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు.



# కోతల ప్రకంపనలు!

**విద్యుత్ శాఖలో తాజా పరిణామాల కలకలం.. విద్యుత్ సరఫరాలో అంతరాయాలపై సీఎం సీరియస్**

**వెనువెంటనే 'యాదాద్రి'పర్యవేక్షణకు ఐదుగురు ఐఏఎస్‌లతో కమిటీ.. ప్లాంట్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక ఇవ్వనున్న కమిటీ**

**ఇంధన శాఖ ప్రత్యేక సీఎస్ మిత్తల్, జెన్‌కో ఎండీ హరీశ్‌ను పక్కన పెట్టడంపై సందేహాలు**

**నివేదిక ఆధారంగా ఇద్దరు ఉన్నతాధికారులపై వేటు పడుతుందనే చర్చ.. మరోవైపు హుటాహుటిన యాదాద్రికి వెళ్లిన మిత్తల్, హరీశ్**

**జెన్‌కో డైరెక్టర్లూ అక్కడే మకాం..సీఎం వ్యాఖ్యలపై అంతర్గత సమావేశంలో చర్చ!**

**విధుల్లో నిర్లక్ష్యం ఆరోపణలతో యాదాద్రి సీఈ సస్పెన్షన్.. ఉన్నతాధికారులతో మాట్లాడి ఆరా తీసిన డిప్యూటీ సీఎం భట్టి!**

**హైదరాబాద్:** ఇంధన శాఖలో విద్యుత్ కోతల ప్రకంపనలు మొదలయ్యాయి. కోతలు కొనసాగితే ఐఏఎస్‌లపై సైతం చర్యలకు వెనుకాడనని బుధవారం ముఖ్యమంత్రి హెచ్చరించారు. వెనువెంటనే గురువారం యాదాద్రి థర్మల్ ప్లాంట్ పర్యవేక్షణ, పరిశీలనకు ప్రభుత్వం ఐదుగురు ఐఏఎస్‌లతో కమిటీ వేసింది. దీంతో ఉన్నతాధికారులు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, జెన్‌కో ఎండీ హరీశ్ హుటాహుటిన యాదాద్రి ప్లాంట్‌కు వెళ్లారు. ఇక జెన్‌కో డైరెక్టర్లంతా అక్కడే మకాం వేశారు. మరోవైపు యాదాద్రి థర్మల్ కేంద్రం చీఫ్ ఇంజనీర్ సురేష్ నాయక్‌ను జెన్‌కో ఎండీ సస్పెండ్ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. మరోవైపు యాదాద్రి కేంద్రంగా ఇంధనశాఖ, జెన్‌కో ఉన్నతాధికారులు రహస్యంగా సమావేశమైనట్టు తెలిసింది. ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై అధికారులు సీరియస్‌గా చర్చించినట్టు తెలిసింది. సీఎం వ్యాఖ్యలపై కొందరు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. కాగా ఈ భేటీ జరిగిందనే సమాచారంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దీనిపై ఆరా తీసినట్టు తెలిసింది. మొత్తం మీద తాజా పరిణామాలు విద్యుత్ శాఖలో తీవ్ర కలకలం రేపుతుండగా, కొందరు కీలక అధికారులపై చర్యలు తప్పవనే చర్చా ఇంధన శాఖలో జరుగుతోంది.

**యాదాద్రి చుట్టూ వివాదం**

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం సాక్షిగా వివాదం మొదలైంది. బొగ్గు కొరత తీవ్రంగా ఉందని అధికారులు చెబుతున్నారు. 4 వేల మెగావాట్ల ప్లాంట్ల నుంచి కేవలం సగటున 400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కూడా జరగడం లేదు. మిగతా ప్లాంట్లూ బొగ్గు కొరతను ఎదుర్కొంటున్నాయి. జల విద్యుత్ ప్రాజెక్టులు పడకేశాయి. కొందామన్నా బహిరంగ మార్కెట్‌లో కరెంటు అంత సులభంగా అందుబాటులో లేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా అనధికారిక కోతలు అమలవుతున్నాయి. కరెంటు కోతలపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తుండగా, ప్రజలు సైతం నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

దీంతో సీఎం ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జెన్‌కో ఎండీపై సీరియస్ అయ్యారు. 4 వేల మెగావాట్ల ప్లాంట్ సరిగా పని చేయకపోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో ఐదుగురు ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసింది. చెవ్వూరు హరికిరణ్ (ఎక్సైజ్ కమిషనర్), వెంకటేశ్ ధోత్రే, (విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి), రాహుల్ రాజ్ (సహకార శాఖ ప్రత్యేక కమిషనర్, రిజిస్ట్రార్), జెండాగే హనుమంత్ కొండిబా (ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో), కిల్లు శివకుమార్ నాయుడు (ఆర్‌అండ్‌ఆర్, భూసేకరణ కమిషనర్)ను కమిటీలో చేర్చింది.



**యాదాద్రిపై దృష్టి.. విస్తృత తనిఖీలు**

కొన్నాళ్ళుగా ఇంధనశాఖ, జెన్‌కో ఉన్నతాధికారులు ఇచ్చే నివేదికల్లో విశ్వసనీయత లేదని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఈ ఐదుగురు అధికారులూ బొగ్గు సరఫరా నుంచి విద్యుదుత్పత్తి వరకు తనిఖీలు నిర్వహించడంతో పాటు యాదాద్రిలో జరిగే పరిణామాలను పరిశీలిస్తారు. గురువారం నుంచి ఈ నెలాఖరు వరకూ ఈ బృందం యాదాద్రి థర్మల్ ప్లాంట్‌ను పరిశీలించి నివేదిక ఇస్తుంది. దీని ఆధారంగా ఉన్నతాధికారులపై వేటు వేస్తారనే ప్రచారం జరుగుతోంది. కాగా కమిటీ ప్లాంట్‌లోని నాలుగు యూనిట్లూ పూర్తిస్తాయిలో పని చేస్తున్నాయా? లేదా?.. ఉత్పత్తి తగ్గడానికి కారణాలేమిటి? నాలుగు బొగ్గు సరఫరా వ్యవస్థలు (కోల్ స్ట్రీమ్స్) కూడా పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయా? ఏవైనా అంతరాయాలు ఉంటే వాటికి కారణాలేమిటి? బొగ్గు సరఫరా వ్యవస్థల గరిష్ఠ సామర్థ్యం ఎంత? ప్రస్తుతం ఎంత మేర సరఫరా జరుగుతోంది? అనే అంశాలను పరిశీలిస్తుంది. ప్లాంట్‌కు అందుతున్న బొగ్గు గ్రేడ్ ఏమిటి? ఆ నాణ్యతకు అనుగుణంగా విద్యుదుత్పత్తి జరుగుతోందా? బొగ్గు నాణ్యతలో తేడాల వల్ల ఉత్పత్తిపై ప్రభావం పడుతోందా? అనే విషయాలను సమీక్షించనుంది. నాలుగు యూనిట్లకు అవసరమైన స్థాయిలో బొగ్గు సరఫరా అవుతోందా? బొగ్గును బంకర్లలోకి పంపే ప్రక్రియలో కీలకమైన వీఈజీఎఫ్ (వేరియబుల్ గేట్ ఫీడర్లు)లో జామింగ్ సమస్యలు ఏమైనా ఉన్నాయా? వీటివల్ల బొగ్గు సరఫరాకు ఆటంకం కలుగుతోందా? ప్లాంట్‌లో బీహెచ్‌ఈఎల్ చేపట్టాల్సిన పనులు ఇంకా ఏమైనా పెండింగ్‌లో ఉన్నాయా? వాటి ప్రస్తుత స్థితిగతులు తదితర అంశాలను కమిటీ తనిఖీ చేసి నివేదిక ఇవ్వనుంది. బొగ్గు రేక్‌లను అన్ లోడింగ్ చేయడానికి పడుతున్న సమయం ఎంత? ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలేమిటి? అనే అంశాలను కూడా అధికారులు పరిశీలించనున్నారు.

## తెలంగాణ సీఎంవోపై పర్సంటేజీ ఆరోపణలు

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టుల టెండర్ల కేటాయింపులు, బిల్లుల చెల్లింపులపై అవకతవకలు, అవినీతి ఆరోపణలు గుప్పిస్తూ ఆర్‌వీఎం కన్‌స్ట్రక్షన్స్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నామా రమేశ్.. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నాయకత్వానికి లేఖ రాసి దాన్ని మీడియాకు లీక్ చేశారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ పరిధిలోని రేడియల్ రోడ్–2 ప్రాజెక్టు మూడు ప్యాకేజీల టెండర్లలో అక్రమాలు జరిగాయని ఆయన లేఖలో వివరించారు. సాధారణంగా 10 నుంచి 12 పెద్ద కంపెనీలు పాల్గొనే ఇలాంటి ప్రతిష్టాత్మక టెండర్లలో.. కేవలం నాలుగు సంస్థలు మాత్రమే పాల్గొనేలా సీఎం కార్యాలయం నుంచి ఇతర కాంట్రాక్టర్లకు బెదిరింపు ఫోన్ కాల్స్ వెళ్లాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగానే నిర్ణయించిన సంస్థలకే పనులు కట్టబెట్టేలా ముందస్తు ఒప్పందాలు కుదిరాయని అందులో పేర్కొన్నారు.ఈ టెండర్ల ప్రక్రియలో సుశీ ఇన్‌ఫ్రా సంస్థను ఉద్దేశపూర్వకంగానే డిస్క్వాలిఫై చేశారని నామా రమేశ్ లేఖలో ప్రముఖంగా లేవనెత్తారు. ఇండో–చైనా సరిహద్దు వంటి అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో 250 కిలోమీటర్లకు పైగా రోడ్లను విజయవంతంగా నిర్మించిన అపార అనుభవం సుశీ ఇన్‌ఫ్రాకు ఉందని తెలిపారు. టెక్నికల్ ఎవాల్యుయేషన్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇచ్చిన అనుభవ పత్రంపై ఎస్‌ఈ కౌంటర్‌సైన్ లేదనే కుంటిసాకుతో దానిని తిరస్కరించారని, ఆ తర్వాత ప్రత్యామ్నాయ పత్రాలు సమర్పించినా అధికారులు నిరాకరించారని పేర్కొన్నారు. ఎల్–1 బిడ్డర్లు నిర్దేశిత విలువ కంటే 3 నుంచి 15 శాతం అధిక ధరలను కోట్ చేయగా.. సుశీ ఇన్‌ఫ్రా కోట్ చేసిన ధరలు దాదాపు రూ.600 కోట్లు తక్కువగా ఉన్నప్పటికీ, ఆ సంస్థను పక్కనపెట్టి ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చారని లేఖలో ఆరోపించారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మధ్య ఉన్న రాజకీయ విభేదాల కారణంగానే.. రాజగోపాల్ రెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రాను లక్ష్యంగా చేసుకుని ఈ అన్యాయానికి పాల్పడ్డారని పేర్కొంటూ సంస్థ ఇప్పటికే కోర్టును ఆశ్రయించిందని వెల్లడించారు.ఈ టెండర్ల గోల్‌మాల్‌తో పాటు, రాష్ట్రంలో ప్రాజెక్టుల కేటాయింపులకు గాను కాంట్రాక్టర్ల నుంచి ఏకంగా 15 శాతం కమిషన్లు డిమాండ్ చేస్తున్నారనే సంచలన ఆరోపణను కూడా లేఖలో ప్రస్తావించారు. ఇది బహిరంగ రహస్యమైనప్పటికీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ నోరు మెదపడం లేదని, కమిషన్లు చెల్లించిన కాంట్రాక్టర్లకే బిల్లుల విడుదలలో ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. గత మూడేళ్లుగా ధ్రువీకరించిన బిల్లులకు సంబంధించి దాదాపు రూ.20,000 కోట్ల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయించుకోవడానికి కూడా భారీ ఎత్తున కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు రాక ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఇప్పటికే పలువురు కాంట్రాక్టర్లు ప్రాణాలు కోల్పోయారని, నిరాశానిస్పృహల్లో ఉన్నారని పేర్కొన్నారు. పాత పనులకు బిల్లులు చెల్లించలేని ప్రభుత్వం.. కొత్త టెండర్లను ఎలా పిలుస్తుందో అర్థం కావడం లేదని నిలదీశారు.ఈ తీవ్రమైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తక్షణమే జోక్యం చేసుకోవాలని నామా రమేశ్ విజ్ఞప్తి చేశారు. ఏ శాఖకు గానీ, రాజకీయ పార్టీకి గానీ ఎలాంటి కమిషన్లు ఇవ్వాల్సిన అవసరం లేకుండా.. బిల్లులన్నీ ఎప్పటికప్పుడు సకాలంలో చెల్లించేలా పారదర్శక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. అధికారం ఉన్నవారితో కుమ్మక్కై పనులు దక్కించుకునే ప్రీ–అరేంజ్డ్ టెండర్ల సంస్కృతికి చరమగీతం పాడుతూ సుశీ ఇన్‌ఫ్రాకు మద్దతుగా నిలవాలని, అర్హులైన కాంట్రాక్టర్లందరికీ సమాన అవకాశాలు కల్పించేలా ఓపెన్ టెండరింగ్ విధానాన్ని పునరుద్ధరించాలని పిలుపునిచ్చారు. నిర్మాణ రంగాన్ని అవినీతి, అవకతవకల నుంచి కాపాడేందుకు కాంట్రాక్టర్లంతా ఐక్యంగా పోరాడాలని స్పష్టం చేశారు.లేఖను బయట పెట్టడం మాత్రమే కాదు.. మీడియాతోనూ ఇవే ఆరోపణలు చేశారు. ఈ నామా రమేష్‌కు.. ఇంటి పేరు కారణంగా చాలా మంది మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావుకు సంబంధించిన వారని అనుకుంటున్నారు కానీ.. ఈ నామా రమేష్ కు మాజీ ఎంపీకి ఎలాంటి సంబంధం లేదు.

## జడ్డంగి సంత మార్కెట్ వద్ద కారు స్కూటీ ఢీ

**ఒకరికి రక్తగాయాలు.. ధ్వంసమైన వాహనాలు**

**రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి**

**రాజవొమ్మంగి :** జడ్డంగి సంత మార్కెట్ సమీపంలో కారు, మోటారు స్కూటీ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తికి రక్తగాయాలయ్యాయి. ఈ ఘటనలో స్కూటీ తీవ్రంగా ధ్వంసమవగా, కారు ముందు భాగం కూడా దెబ్బతింది. ప్రమాద స్థలంలో వాహనాల విడిభాగాలు చెల్లాచెదురుగా పడిపోయాయి.జడ్డంగి ప్రాంతంలో రోడ్డు నిర్మాణం జరిగిన తర్వాత ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంత మార్కెట్ పరిసరాల్లో వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు ప్రమాదాలకు గల కారణాలను పరిశీలించి, వాహనదారులు, పాదచారుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## హుస్నాబాద్‌లో నూతన కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వ జీవో జారీ

**హుస్నాబాద్** హుస్నాబాద్ నియోజకవర్గంలో క్రీడాభివృద్ధికి మరో ముందడుగు పడింది. రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కృషితో హుస్నాబాద్ నియోజకవర్గంలో నూతన కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది.యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసి, గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఈ అకాడమీ ఏర్పాటు కానుంది.కబడ్డీ అకాడమీ జీవోలోని ముఖ్యాంశాలు:హుస్నాబాద్ నియోజకవర్గం, సిద్దిపేట జిల్లాలో నూతన కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి.అకాడమీలో మొత్తం 40 మంది క్రీడాకారులకు అవకాశం కల్పించనున్నారు.ఇందులో 20 మంది బాలురు, 20 మంది బాలికలు ఉంటారు.బాలురు, బాలికలకు వేర్వేరుగా కబడ్డీ కోచ్‌లను నియమించనున్నారు.బాలురు, బాలికల కోసం వేర్వేరుగా వార్డెన్లతో పాటు గ్రౌండ్స్‌మెన్, స్వీపర్, సెక్యూరిటీ గార్డు సేవలను కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు.మొత్తం 8 సేవల నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.ఈ నియామకాలు ఔట్‌సోర్సింగ్ విధానంలో చేపట్టనున్నారు.క్రీడాకారులకు ప్రయోజనం:ఈ అకాడమీ ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల యువ క్రీడాకారులకు కబడ్డీలో శిక్షణ పొందేందుకు అవకాశాలు మెరుగుపడనున్నాయి. బాలురు, బాలికలకు సమానంగా అవకాశం కల్పించడం ద్వారా క్రీడల్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడనుంది.హుస్నాబాద్ ప్రాంతంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ అకాడమీ ఏర్పాటు కీలక అడుగుగా నిలవనుంది.ఇప్పటికీ హుస్నాబాద్ నియోజకవర్గంలోనీ గ్రామాలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ గుర్తింపు సాధించారు. కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు హుస్నాబాద్ నియోజకవర్గంలోని పల్లెల్లో మట్టిలో మాణిక్యాలు వెలికి తీసి అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయవచ్చని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీశైలంలో వైభవంగా దసరా మహోత్సవాలు కాత్యాయని అలంకారంలో శ్రీ అమ్మవారు..

శ్రీశైల దేవస్థానంలో నిర్వహిస్తున్న దసరా మహోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శుక్రవారం శ్రీ అమ్మవారికి కాత్యాయని అలంకారం నిర్వహించారు. ఉదయం ప్రాతఃకాల పూజలు, విశేష కుంకుమార్చనలు, నవావరణార్చనలు, చండీహోమం, చండీ పారాయణం, చతుర్వేద పారాయణం, కుమారీ పూజలతో పాటు రుద్రహోమం, రుద్ర పారాయణలు నిర్వహించారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండేళ్ల నుంచి పదేళ్లలోపు బాలికలకు పూలు, పండ్లు, నూతన వస్త్రాలు సమర్పించి కుమారీ పూజలు నిర్వహించారు. నవదుర్గల్లో ఆరవ రూపమైన కాత్యాయని దేవిని ఆరాధించడం వల్ల రోగాలు, శోకాలు, భయాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం.ఈ రోజు శ్రీ స్వామిఅమ్మవార్లకు హంసవాహన సేవ నిర్వహించనున్నారు. రాత్రి 9 గంటల నుంచి అమ్మవారి ఆస్థానసేవ, సువాసినీ పూజలు, 10 గంటలకు కాళరాత్రి పూజ జరగనున్నాయి. అనంతరం వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన పుష్పపల్లకిపై శ్రీ స్వామిఅమ్మవార్లను మేళతాళాల నడుమ ఊరేగించనున్నారు. ఈ సేవలో బంతి, చామంతి, కనకాంబరం, రోజాలు, ఆర్కిడ్స్ తదితర పుష్పాలను వినియోగించనున్నారు.

# శ్రీ సార్వజని శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో శుక్రవారం కొలువైన సరస్వతి అమ్మవారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.







**కోటగిరి :** కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ సర్వజనక దేవి నవరాత్రు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కొలువైన సరస్వతి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో విద్యార్థిని విద్యార్థులకు కుంకుమార్చనను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సరస్వతి అమ్మవారిని రూపంలో దర్శనానికి వారి కోరుకున్న కోరికలు నెరవేరే విధంగా పిల్లలకు నోటు పుస్తకాలు పెన్నులను పంపిణీ చేశారు అనంతరం కుంకుమార్చన నిర్వహించారు. ఈరోజు ఉదయం మహా చండీ యాగాన్ని ప్రారంభించారు. ఈ చండీ హోమం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ చండీ యాగంలో పాల్గొన్నవారు 11 వేల రూపాయలు చెల్లించి భక్తులు వేగంలో కూర్చోడం జరిగింది. యాగానికి ప్రత్యేకంగా పర్ణశాల ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మూడు రోజులపాటు నిర్వహిస్తామని తెలిపారు చివరి రోజున పూర్ణ హారతితో పూర్తవుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ యాగంలో పోతంగల్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూ ప్పల శంకర్ వారి కుటుంబ సభ్యులు, బీర్కూర్ గంగాధర్ వారి కుటుంబ సభ్యులు, కాయపల్లి బుగ్గరాజు వారి కుటుంబ సభ్యులు. కాయపల్లి శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు. ఎస్ముల సాయిరాం వారి కుటుంబ సభ్యులు. తదితరులు కూడా యజ్ఞ హోమంలో పాల్గొన్నారు. మాలాధారణ వేసిన భక్తులందరికీ భక్తురాళ్లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారితోపాటు వచ్చిన భక్తులకు కూడా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇది అంతా ఆలయ కాంపిటీ సభ్యులు నిర్వాహకమని 25 సంవత్సరాలు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంత ఘనంగా ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. శ్రీ సార్వజని దేవీ నవరాత్రి రజితో ఉత్సవాలకు నాయకులు గ్రామంలో ఉన్న పెద్దలకు ఎవరు దాతలు ఉన్నారు 5000 నుంచి ఇచ్చిన దాతలకు వారికి ఏమంటారను బహుకరించారు. ఏమంటావ్ పాటు అమ్మవారి ప్రసాదాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల మండలం నుంచి వచ్చిన భక్తులందరికీ ప్రత్యేక ఏర్పాట్లను కూడా చేశారు. ఇతర గ్రామాల నుంచి వచ్చిన వేద పండితుల కూడా ఆయా ఆలయాలను ఉండే విధంగా నిర్వహించారు. రాత్రిపూట విద్యార్థిని విద్యార్థులచే పిల్లలచే అమ్మవారి స్వరూపంతో సాంస్కృతిక కార్యక్రమాలను రకరకాలుగా ఎన్నో నిర్వహిస్తున్నారు. దేవి నవరాత్రుల నాటకాన్ని కూడా మూడు రోజుల పాటు నిర్వహించారు. నాటకం వేసిన వారిలో ఒకరికి అమ్మవారు పూనకం వచ్చింది. చాలామంది భయపడుతున్నాయి. ఒక అరగంట తర్వాత నార్మల్ స్థితికి వచ్చాడు. కోటగిరి శ్రీ సార్వజని క్ దేవీ నవరాత్రి ఉత్సవాలను ఇంత ఘనంగా జరుపుకుంటున్న అందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి మండలాల నుంచి విశేష స్పందన వస్తుంది. ఈ కార్యక్రమాలను చూడడానికి చాలామంది వస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విఠలేశ్వర ఆలయంలో శ్రీదేవి నవరాత్రుల ఉత్సవంలో పూజారి కులకర్ణి విజయ్, సంధ్య ,(సోనమ్మ) ఆలయ అర్చకులు కూడా చాలా శ్రమించి ఈ కార్యక్రమానికి విజయానికి ఎంతో కృషి చేశారని అన్నారు , రెండవ రోజు అమ్మవారి కులదీసిన 51 గాజులతో అలంకరించి ముస్తాబు చేసి చాలా ఘనంగా పూజలు నిర్వహించారు. ఇదంతా అర్చకురాలు సంధ్య , (సోనిమ్మ ) వారి వల్లనే ఇదంతా సాధ్యమైందని వారికి తోడు గ్రామంలో ఉన్న ముత్తైదువులందరూ సహకరించి విజయం చేకూర్చాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్. అనిల్, వేద పండితులు రాజమహారాజు, గజానంద్, కులకర్ణి, ఆనంద్, కులకర్ణి కృష్ణమోహన్. కులకర్ణి, దత్తాత్రేయ. బీర్కూర్ శ్యామ్. వడ్ల శ్యామ్. వడ్ల గజానంద్. అమ్మవారికి రోజువారి నిత్య కార్యక్రమంలో ప్రతిదీ తెలియజేస్తూ అన్ని కార్యక్రమాలను సక్కబడుతున్న కాపు కాంత శ్రీనివాస్. ఆయన వల్లనే ఈ కార్యక్రమాలు సమయానుకూలంగా బట్టి సెట్ చేసి పెట్టడం జరిగింది అని ఆయన తెలియజేశారు. అమ్మవారిని చూడడానికి కోటగిరిలో భక్తులు మహిళలు ఉదయం నుంచి రాత్రి వరకు ఎక్కువ దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమం మంగళవారం వరకు కొనసాగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ప్రతి ఒక్కరు వారు చేసిన కృషికి అలంకరణకు ప్రతి ఒక్కరు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పనులు నాణ్యతతో చేపట్టాలి



పలు డివిజన్లలో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్...

**నిజామాబాద్ :** నగరంలో చేపట్టబోయే పనులను నాణ్యతతో నిర్మించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 23, 24, 6, 48వ డివిజన్లలో రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల జరిగిన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్ కు రూ. 20 లక్షలు కేటాయించార న్నారు. ఈ నిధులతో ప్రతి డివిజన్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే ఖిల్లా రామాలయ అభివృద్ధిలో భాగంగా రోప్ వే కు సంబంధించిన డిపిఆర్ కూడా సిద్ధమవుతుందని చెప్పారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిజామాబాద్ నియోజకవర్గానికి నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. గత మూడు సంవత్సరాలుగా సీడీపీ నిధుల కోసం అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు, స్రవంతిరెడ్డి, సుమిత్ర కిషోర్, విజయ మల్లేష్ యాదవ్, ప్రసన్న శ్యామల సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు.

భక్తులకు అన్నదానం చేసిన కందగట్ల రాంచందర్.





**ఎడపల్లి :** ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నాని యాదవ్ ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా స్థానిక సర్పంచ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కందగట్ల రాంచందర్ భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

# విద్యుత్ కోతలతో రైతులకు కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రైతులకు 15 గంటల పాటు నిరంతర విద్యుత్ అందించాలి
బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గూడెం బాలరాజు డిమాండ్



**కామారెడ్డి :** విద్యుత్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడెం బాలరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కామారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ వర్షాకాలంలో సన్నవరి పంట సాగు చేస్తే బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు పంట కీలక దశలో ఉన్న సమయంలో విద్యుత్ కోతలు విధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేసిందని గుర్తుచేశారు. ప్రస్తుతం బోరుబావుల వద్ద కనీసం ఎనిమిది గంటల పాటు కూడా సక్రమంగా విద్యుత్ అందడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉందని, ఈ సమయంలో పంటకు తగినంత నీరు అందించడం ఎంతో అవసరమని బాలరాజు పేర్కొన్నారు. పంట చేతికి వచ్చే కీలక సమయంలో విద్యుత్ కోతలు విధిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కనీసం ఈ నెల రోజులైనా రోజుకు 15 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**విద్యుత్ కోతలు ఆపకపోతే ఆందోళనలు**

రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇస్రోజీవాడి సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెబుతున్నప్పటికీ మధ్యమధ్యలో విద్యుత్ నిలిపివేస్తున్నారని అన్నారు. దీంతో రైతులు బోరుబావుల వద్ద పంటలకు నీరు పెట్టేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ అందించాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాత హనుమండ్లు గోపి గౌడ్, అంజలి రెడ్డి, కోటాలపల్లి సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్, ఇస్రోజీవాడి సర్పంచ్ చిందం మల్లేష్‌తో పాటు కామారెడ్డి మండలానికి చెందిన పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలు.. అనంతరం అన్నదానం





**కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయంలో రామారెడ్డి యూత్ పోస్ట్ ఆఫీస్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమార్చనతో భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి గ్రామంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు కుంకుమ పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దుర్గామాత కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. భక్తి వాతావరణంలో పూజా కార్యక్రమం కొనసాగడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

**యూత్ ఆధ్వర్యంలో అన్నదానం**

కుంకుమ పూజా కార్యక్రమం అనంతరం రామారెడ్డి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. భక్తితో పాటు సేవాభావాన్ని చాటుతూ యూత్ సభ్యులు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. మహిళలు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని గ్రామస్తులు పేర్కొన్నారు. కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన యూత్ సభ్యులను పలువురు అభినందించారు.

# వేములవాడలో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

తీరొక్క పూలతో బతుకమ్మల పేర్పు..
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు
ప్రతీకగా ఆడపడుచుల వేడుకలు

**వేములవాడ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబరాలు వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ గల్లీల్లో మహిళలు, చిన్నారులు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. ఎటుచూసినా రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళల సందడి, పండుగ వాతావరణం కనిపించాయి. ముఖ్యంగా పట్టణంలోని శాస్త్రి నగర్‌లో శివరామకృష్ణ టాకీస్ సమీపంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పూల పండుగ.. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయ వేడుక బతుకమ్మ పండుగ వచ్చిందంటే తెలంగాణ ఆడపడుచుల ఇళ్లలో ఆనందం వెల్లివిరుస్తుంది. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను సేకరించి, వాటిని అందంగా పేర్చి బతుకమ్మను సిద్ధం చేయడం ఈ పండుగలో ప్రత్యేకత. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు ఉదయం నుంచే తమ ఇళ్లలో పూలను పేర్చడంలో నిమగ్నమయ్యారు. గునుగు, తంగేడు, గులాబీ, చామంతి తదితర రంగురంగుల పూలను సేకరించి, ఒక్కో వరుసలో ఒక్కో రకమైన పూలను పేర్చి అందమైన బతుకమ్మలను తయారు చేశారు. పూల రంగులు, వాటి పరిమళాలతో ఇళ్లన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళలు ఎంతో శ్రద్ధతో బతుకమ్మలను పేర్చి, తమ కుటుంబ సభ్యులతో కలిసి పండుగకు సిద్ధమయ్యారు. చిన్నారులు సైతం పెద్దలతో కలిసి పూలను సేకరించడం, బతుకమ్మలను పేర్చడంలో సహకరించడం విశేషం. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటి తరం పిల్లలకు పరిచయం చేస్తూ మహిళలు తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పారు.

శాస్త్రి నగర్‌లో ప్రత్యేక సందడి వేములవాడ పట్టణంలోని శాస్త్రి నగర్ శివరామకృష్ణ టాకీస్ సమీపంలో మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి సంబరాలు నిర్వహించారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత సందడిగా మార్చారు. సంప్రదాయానికి ప్రాధాన్యతనిస్తూ, కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుంది. కులమత భేదాలకు అతీతంగా మహిళలంతా ఒకచోట చేరి పండుగను జరుపుకోవడం ఈ వేడుక ప్రత్యేకత. ప్రకృతిలో లభించే పూలతో బతుకమ్మను పేర్చి పూజించడం ద్వారా ప్రకృతిని ఆరాధించే తెలంగాణ సంప్రదాయాన్ని మహిళలు కొనసాగిస్తున్నారు.

**తెలంగాణ అస్తిత్వానికి బతుకమ్మ ప్రతీక**

బతుకమ్మ అంటే పూలను పేర్చి పూజలు చేయడమే కాదు.. తెలంగాణ ఆడపడుచుల జీవితంలో భాగమైన సంస్కృతి, సంప్రదాయాల పండుగ. తంగేడు, గునుగు వంటి స్థానిక పూలతో పేర్చిన బతుకమ్మలు తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తాయి. పెద్దలు పాటిస్తున్న ఆచారాలను చిన్నారులు నేర్చుకుంటూ ముందుకు సాగడం ఈ పండుగకు మరింత ప్రత్యేకతను తీసుకొస్తుంది. వేములవాడ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మహిళలు ఉత్సాహంగా సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడంతో పట్టణమంతా పండుగ కళ సంతరించుకుంది. పూల అందాలు, మహిళల ఆనందోత్సాహాలు, సంప్రదాయాల పట్ల గౌరవం కలగలిసి సద్దుల బతుకమ్మ వేడుకలను ఆహ్లాదకరంగా మార్చాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సంబరాలు మరోసారి చాటిచెప్పాయి.

